# సాక్షి నల్లగొండ

శనివారం। 15। జూన్। 2024





## సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్

సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వారినుంచి 28 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. - 8లో



## దైవాన్ని తోడుగా చేసుకుని..

ప్రతి ఒక్కరూ తమ జీవితంలో దైవాన్ని తోడుగా చేసుకోవాలని త్రిదండి చినజీయర్ స్వామి తెలిపారు. - 8లో

గరిష్టం / కనిష్టం
$35^{0}$ / $26^{0}$

## వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. వర్షం కురిసే అవకాశం ఉంది.

## న్యూస్‌రీల్

### దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి(నల్లగొండ) : పోస్ట్ ఆఫీస్ బీమా పథ కాలైన తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమాకు సంబంధించి ఏజెంట్లను కమీషన్ పద్ధతిలో తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు నల్లగొండ తపాలా సూపరింటెండెంట్ కె.రఘునాథస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పూర్తి చేసి 18 ఏళ్లు నిం డిన నిరుద్యోగులు, అంగన్‌వాడీ సేవకులు, మహిళా మండలి సేవకులు, మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ గ్రామీణ తపాలా సేవకులు అర్హులు అని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు పదవ తరగతి మెమో, పాన్ కార్డు, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డు కాపీలను జతప రిచి నల్లగొండ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఎం పికైన అభ్యర్థులు రూ.5 వేల విలువైన జాతీయ సేవింగ్ సర్టిఫికెట్, కిసాన్ వికాస పత్రాల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉం టుందని తెలిపారు. పూర్తి వివరాలకు సూపరిం టెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్, నల్లగొండ కార్యాల యంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

### 21వరకు పింఛన్ల పంపిణీ

నల్లగొండ : వివిధ కేటగిరిలకు సంబంధించి ఆసరా పింఛన్‌దారులకు 15 తేదీ నుంచి ఈ నెల 21వ తేదీ వరకు పింఛన్ పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఓ నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు పంపిణీ కేంద్రాలకు వెళ్లి పింఛన్ తీసుకోవాలని పేర్కొన్నారు.

### కనుల పండువగా ఊంజలి సేవ



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం ఊంజలి సేవోత్సవం కనుల పండువగా నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని అలంకరించి ఆలయ తిరు, మాఢ వీధుల్లో ఊరేగించారు. అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజలి సేవోత్సవం చేపట్టారు. ఆండాళ్ అమ్మవారికి ఇష్టమైన నాద స్వరాన్ని వినిపించారు. అదే విధంగా ప్రధానాలయంలో సంప్రదాయ పూజలు కొనసాగాయి. వేకువ జామున సుప్రభాత సేవ, ఆరాధన చేపట్టి అర్చనలు, అభిషేకం నిర్వహించారు. అనం తరం ఆలయ ముఖ మండపం, ప్రాకార మం డపంలో శ్రీసుదర్శన హోమం, నిత్యకల్యాణం, జోడు సేవోత్సవం తదితర కైంకర్యాలు గావిం చారు. వేద ఆశీర్వచనం, సువర్ణ పుష్పార్చన, నిత్యకల్యాణ వేడుకల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

### 'దుస్తులు కుట్టేపని మహిళా సంఘాలకు ఇవ్వొద్దు'

నల్లగొండ : గిరిజన హాస్టళ్లు, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం వచ్చే దుస్తులు కుట్టే పనిని అధికారులు మహిళా సం ఘాలకు అప్పగించడాన్ని గిరిజన సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దుస్తులు కుట్టే కాంట్రాక్టును స్థానిక గిరిజనులకు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా.. ప్రస్తుతం అధికారు లు మహిళా సంఘాలకు అప్పగించడంపై వారు మండిపడుతున్నారు. అధికారుల తీరు వల్ల తమకు అన్యాయం జరుగుతుందని గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు సంతవ్సరాలకు (2021-22, 2022-23) సంబంధించిన కుట్టు కూలి రావాల్సి ఉందని గిరిజన సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. బిల్లులు ఆల స్యంగా ఇచ్చానా.. తాము దుస్తులు కుట్టి ఇస్తు న్నామని అయినా అధికారులు ఈ సంవత్సరం గిరిజనులకు కాకుండా మహిళా సంఘాలకు ఇవ్వాలని చూడడం సరికాదని అంటున్నారు. మహిళా సంఘాలకు ఇవ్వాల్సి వస్తే గిరిజన మహిళా సంఘాలకు ఇవ్వాని కోరుతున్నారు.

### ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

సూర్యాపేట టౌన్: ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకు రావాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను పరిరక్షిం చాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరే షన్ (పీడీఎస్‌ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జె.సాయికుమార్, ఎస్.నవీన్ పాల్గొన్నారు.

# ట్యాపింగ్ మకిలీ!

## పోలీసుల మెడకు 'మునుగోడు ఉప ఎన్నిక' ఉచ్చు

- బీఆర్‌ఎస్‌కు వంతపాడిన అప్పటి అధికారులు
- పోలీసు వాహనాల్లో డబ్బు చేరవేత!
- జిల్లా కేంద్రంలోనూ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు
- సిట్ అదుపులోకి తీసుకున్న పోలీసుల వాంగ్మూలంతో తతంగం బయటికి..
- తీగ లాగితే డొంక కదిలినట్లుగా డబ్బు చేరవేత వ్యవహారం



### డబ్బు తరలించిన వాహనం ఎవరిది?

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో డబ్బును చేరవేసిన ఫార్చునర్ వాహనం ఎవరిదన్న కోణంలోనూ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. రాజకీయ పార్టీకి చెందిన నేతదా? పోలీసు అధికారుల వాహనమా? అన్న కోణంలో విచారిస్తు న్నట్లు సమాచారం. అది తేలితే కేసుకు మరింత బలం చేకూరే అవకాశం ఉంటుందని పోలీసులే పేర్కొంటున్నారు.

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: ఫోన్ ట్యాపింగ్ వ్యవ హారంలో జిల్లాలో పోలీసు ఉన్నతాధికారులు చేసిన బాగోతాలు బయటకు వస్తున్నాయి. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ అధికార పార్టీకి పోలీసులు అనుకూలంగా వ్యవహరించడమే కాక పెద్ద మొత్తంలో డబ్బును ఆ పార్టీ అభ్యర్థికి ఏడు రోజుల పాటు చేరవేసినట్లు సిట్ విచారణలో బయట పడుతుండటం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. సిట్ విచారణలో బహిర్గతం అయిన ఉన్నతాధికారులే కాదు అప్పట్లో డ్యూటీ చేసిన పోలీసుల్లోనూ వణుకు పుట్టిస్తోంది. ఆ ఎన్నికల సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవ హరించి, ప్రతిపక్షాల డబ్బులను పట్టుకున్న పోలీసుల మెడకు కూడా ఈ ఉచ్చు బిగిసే పరిస్థితు లు రాబోతున్నాయి. మరోవైపు ట్యాపింగ్ వ్యవ హారంతో కొందరు పోలీసులు చేసిన అరాచకాలు, అక్రమాలు కూడా వెలుగులోకి రాబోతుండటంతో ఆ మకిలీ జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తానికి అంటుకునే పరిస్థితి నెలకొంది.

**అంటకాగినందుకు..**

బీఆర్‌ఎస్ అధికార పార్టీతో అంటకాగినందుకు జిల్లాలో పనిచేసిన పోలీస్ అధికారుల మెడకు ఉచ్చు బిగిస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ చేపట్టిన విచారణలో అనేక విస్తుపోయే అంశాలు వెలుగు లోకి వస్తున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో మునుగోడు ఉప ఎన్నికల్లోనూ డబ్బు చేరవేసిన వ్యవహారం కూడా బయటపడటం అధికారులను చిక్కుల్లో పడేసింది. ఆ ఎన్నికల సమయంలో అత్యు న్నతాధికారుల మౌఖిక ఆదేశాల మేరకు ఓ ఐపీఎస్ అధికారి, డీఎస్పీ, ఇతర సిబ్బంది అధికార పార్టీ డబ్బులను అప్పటి ఆ పార్టీ అభ్యర్థికి ఏడు రోజుల పాటు రోజూ రాత్రి వేళల్లో పెద్ద మొత్తంలోనే చేర వేసి ఉంటారనే చర్చ జరుగుతోంది. సదరు ఐపీఎస్ అధికారి పర్యవేక్షణలో స్పెషల్ బ్రాంచ్ వ్యవ హారాలను పర్యవేక్షించిన డీఎస్పీ ఆదేశాలతోనే తాను డబ్బులు చేరవేసిన వాహనానికి ఎస్కార్ట్‌గా వ్యవహరించిన ఓ కానిస్టేబుల్ వాంగ్మూలం ఇవ్వడం అధికారుల్లో వణుకు పుట్టిస్తోంది. వాస్త వానికి జిల్లాలో ఫోన్ ట్యాపింగ్ కేసులోనే అదుపు లోకి తీసుకున్న ముగ్గురు కానిస్టేబుళ్లను విచారించ గా ఈ వ్యవహారం బయట పడింది.

**గతంలోనే అదుపులోకి కానిస్టేబుళ్లు..**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సిట్ జిల్లా కేంద్రంలోని టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న ముగ్గురు పోలీసులను రెండు నెలల కిందటే విచారించింది. అందులో ఒకరి నుంచి వాంగ్మూలం తీసుకొని ఇద్దరిని హైదరాబాద్‌కు తీసుకెళ్లింది. నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులో ఓ ఐపీఎస్ అధికారికి సమీప బంధువు అయిన ఒకరి ఇంట్లో ఫోన్ ట్యాపింగ్ చేశారని, తద్వారా అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎవరి డబ్బును పట్టుకున్నారు? ఎవరిని బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారు? అనే అం శాలపైనే ముందుగా విచారణ చేపట్టారు. అయితే ఆ తరువాత తీగలాగితే డొంక కదిలినట్లు ట్యాపింగ్ వ్యవహారంతోపాటు మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బుల చేరవేత వ్యవహారం బయటకు వచ్చింది.

**వసూళ్లు, అక్రమాలు అనేకం**

ట్యాపింగ్‌లో పాల్గొన్న పోలీసులు జిల్లాలో బెదిరిం పులు, వసూళ్లకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చిం ది. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు రైస్ మిల్లుల యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారు లు, సిమెంట్ పరిశ్రమల యజమానుల ఫోన్లను ట్యాప్ చేయడంతోపాటు నల్లగొండ, మిర్యాలగూడ రైస్ మిల్లుల యజమానులు, వ్యాపారుల నుంచి వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది.

### సీరియస్‌గా తీసుకుంటే అధికారుల అరెస్టులే?

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో (ఎస్‌ఐబీ) ఆధారాల ధ్వంసంపై సిట్ దర్యాప్తు చేస్తుండగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడిన సం గతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అటు ఎస్‌ఐబీలో ఆధారాల ధ్వంసంతోపాటు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సిట్ సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తోంది. అయితే మునుగోడు ఉప ఎన్నికల్లో డబ్బు చేరవేత, ఫోన్ ట్యాపింగ్ ఆధా రంగా ప్రతిపక్షాల డబ్బు పట్టుకోవడం, వ్యాపా రులను బ్లాక్ మెయిల్ చేయడం వంటి అంశా లను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటే మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంది. అవ సరమైతే అప్పుడు పనిచేసిన ఉన్నతాధికారుల అరెస్టులు ఉండే అవకాశాన్ని కొట్టిపారేయలే మని పోలీసు శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లు మూతపడాలి



విద్యార్థినులకు యూనిఫాం అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

- ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కొనసాగాలి
- బి.వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేసి నీటిని అందిస్తాం
- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో విద్యార్థుల సంఖ్య పెంచి ప్రైవేట్ స్కూళ్ల పాఠశాల లు మూతపడేలా అధికారులు, ఉపాధ్యాయులు పని చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్ర మంలో ఆయన పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫాం అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు, బాత్‌రూమ్‌లను పరిశీలించారు. ఈ సం దర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.600 కోట్లు విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. వాటిలో నల్లగొండ జిల్లాకు రూ.50 కోట్లు మంజూరు చేసి నట్లు తెలిపారు. త్వరలోనే 13000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో త్వరలో కోటీ ఐదు లక్షల రూపాయల తో పేదలకు ఇళ్లు కట్టిస్తామని, రూ.70 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. నాలుగు నెలల్లో బ్రాహ్మణ వెల్లెంల - ఉదయ సముద్రం ప్రాజెక్టులో నీళ్లు నింపి డిసెంబర్‌లోపు సీఎం రేవం త్‌రెడ్డి చేతుల మీదుగా నీటి విడుదలను ప్రారం భిస్తామన్నారు. నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోకు పది కొత్త బస్సులను తీసుకొచ్చి పూర్వ వైభవం తెస్తాన న్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనా దీప్తి, డీఈఓ భిక్షపతి, పంచాయతీ రాజ్ ఈఈ బీమన్న, డీఈ మహేష్, ఉదయ సముద్రం ప్రాజెక్టు సీఈ అజయ్‌కుమార్, డీఈ శ్రీనివాస్‌రెడ్డి, విఠల్, ఎం ఈఓ నర్సింహ, ఎంపీటీసీలు చిరుమర్తి యాదయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌మండల పార్టీ అధ్య క్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, అల్లుబెల్లి రవీందర్‌రెడ్డి, వివేకానంద రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**పంచాయతీ రాజ్ ఈఈపై ఆగ్రహం**

బి.వెల్లంల గ్రామంలోని పాఠశాలల ఆవరణను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలిస్తున్న సమయంలో పంచాయతీ రాజ్ ఈఈని పిలవమని మంత్రి చెప్పగా.. అదే సమయంలో ఈఈ అక్కడ ఫోన్ మాట్లాడడాన్ని మంత్రి గమనించారు. కొద్దిసేపటి తర్వాత వచ్చిన ఈఈపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఫోన్ కారులో పెట్టి వచ్చి సమస్యలు తెలుసుకుం టుంటే.. మీరు ఈ సమయంలో కూడా ఫోన్ మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. విధులు సక్ర మంగా నిర్వహించకపోవడం వల్లే అభివృద్ధి పను ల్లో నాణ్యత లేకుండా పోయిందన్నారు.

## ధరణి దరఖాస్తులను పరిష్కరిస్తాం

- కలెక్టర్ దాసరి చందన



మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ : ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దర ఖాస్తులన్నీ రెండుమూడు రోజుల్లో పరిష్కరిస్తామని కలెక్టర్ దాసరి చందన తెలిపారు. శుక్రవారం ధరణి, రాష్ట్ర ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్‌పై రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కలెక్టర్లు, రెవెన్యూ శాఖ అధికారులతో హైద రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి ధరణి పెం డింగ్ దరఖాస్తులపై కలెక్టర్ మాట్లాడారు. కోర్టు కేసులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని, డేటా సవరణకు సంబంధించినవి 15 రోజుల్లో పరిష్క రిస్తామని తెలిపారు. కొన్ని దరఖాస్తులపై ఇదివరకే క్షేత్రస్థాయిలో తనిఖీ చేయడం చేశామని.. వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. దరఖాస్తుల పరిష్కారం విషయంలో రోజూ తహ సీల్దార్లు, ఆర్డీఓలతో సమీక్షిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## పీహెచ్‌డీ ప్రవేశాలు పారదర్శకంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఎంజీయూ రిజిస్ట్రార్ రవి

నల్లగొండ రూరల్ : యూనివర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాలు పారదర్శకంగా నిర్వహించాలని ఎం జీయూ రిజిస్ట్రార్ రవి అన్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు విడుత లుగా జరుగుతున్న పరీక్షల్లో 399 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొ న్నారు. సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి ఉపేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, అరుణ పాల్గొన్నారు.

## రేషన్‌కార్డులకు ఎదురుచూపు

- కొన్నాళ్లుగా ఊరిస్తున్న ప్రభుత్వం
- కార్డులు లేక పథకాలకు అర్హత కోల్పోతున్న పేదలు




మిర్యాలగూడ : నిత్యావసర సరుకులతోపాటు, ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలకు ప్రధాన అర్హతగా ఉన్న రేషన్‌కార్డులు పేదల దరిచే రడం లేదు. ఏళ్ల తరబడి రేషన్‌కార్డుల కోసం ఎదు రుచూపులు తప్పడం లేదు. దీంతో అనేక సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారు. 2018కు ఎన్నిక లకు ముందు రేషన్‌కార్డులను ఇచ్చిన గత ప్రభు త్వం తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా రేపు మాపంటూ ఊరించడమే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. దీంతో రేషన్‌కార్డులు ఎప్పుడు మం జూరవుతాయోనని పేదలు ఎదురు చూస్తున్నారు.

**జిల్లాలో 804 రేషన్ దుకాణాలు..**

నల్లగొండ జిల్లాలో 804 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 4,66,061 రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ రేషన్‌కార్డు దారులకు గత ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే ఇచ్చింది. ఈ ప్రభుత్వం బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు అందిస్తా మని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. కాగా గడి చిన ఐదేండ్ల కాలంలో పెళ్లి చేసుకున్న వారు, కుటుంబాల నుంచి వేరుపడిన వారు వేలాది మం ది దరఖాస్తు చేసుకున్నారు. వారందరికి కూడా కొత్త కార్డులు జారీ చేయాల్సి ఉంది. వీరితోపాటు అనేక మంది తమ పిల్లల పేర్లు చేర్చాలని దరఖాస్తు చేసు కున్నారు. కానీ వాటిని ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోలేదు. దీంతో ఏండ్ల తరబడి పేదలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

# అనర్హులకు 'ఆహారం' కాంట్రాక్ట్!

- జూలైతో ముగుస్తున్న జీజీహెచ్ డైట్ కాంట్రాక్ట్ గడువు
- సీనియర్ సమభావన సంఘానికి ఇవ్వాలని కలెక్టర్ సూచన
- నెలక్రితం సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేసిన వారికి ఇచ్చే ప్రయత్నంలో అధికారులు
- రాజకీయ పలుకుబడితో చక్రం తిప్పుతున్న ప్రస్తుత కాంట్రాక్టర్



నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు ఆహారం (డైట్) అందించే కాంట్రాక్టును దక్కించుకునేందుకు ప్రస్తుత కాంట్రాక్టర్ ఎత్తులు వేస్తున్నారు. మెప్మా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి సీనియర్ సంఘాలకు కాకుండా.. నూతనం గా సంఘానికి ఆహారం సరఫరా చేసే బాధ్యతను అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు సంఘం వెనుక పాత కాంట్రాక్టర్ ఉండి ఈ తతాంగాన్ని నడుపుతు న్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సమభావన సంఘా లకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కలెక్టర్ తీసు కున్న నిర్ణయానికి సంబంధిత అధికారులు తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అర్హత లేని సంఘానికి..**

ప్రస్తుతం జీజీహెచ్‌లో రోగులకు ఆహారం సరఫరా చేసే కాంటాక్టర్ గడువు మే 31 నాటికి ముగిసింది. అప్పుడు కొత్త వారిని నియమించడానికి ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో రోగులకు ఇబ్బందు లు లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో జూన్, జూలై రెండు మాసాలు పాత కాంట్రాక్టర్ చేత సరఫరా చేయించేందుకు కలెక్టర్ అనుమతి ఇచ్చింది. ఆగస్టు నుంచి ఆహారం సరఫరా చేసే బాధ్యతను జిల్లా జైల్ వారికి లేదా సీనియర్ సమభావన సంఘాని అప్ప గించాలని జీజీహెచ్ అధికారులకు కలెక్టర్ సూచిం చినట్లు సమాచారం. దీంతో జీజీహెచ్ అధికారులు జైల్ అధికారులను సంప్రదించడంతో వారు తాము సరఫరా చేయలేమని జీజీహెచ్ అధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేశారు. దీంతో అధికారు లు సమభావన సంఘాలకు అప్పగించడానికి అవ సరమైన ప్రక్రియను ప్రారంభించి సంబంధిత అధికారులకు లెటర్ పెట్టారు. ఇదే అదునుగా భావించి అర్హత లేని సమభావన సంఘానికి ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టును అప్పగించే ప్రయత్నం మొదలైంది.

**రాజకీయ పలుకుబడితో..**

ఇప్పటి వరకు డైట్‌ను సరఫరా చేసిన కాంట్రాక్టర్ తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో జీజీహెచ్ అధికారులతో పాటు సమభావన సంఘాలను చూసే మెప్మా అధికారులపై ఒత్తిడి పెంచారు. ఎలాగైనా డైట్ కాంట్రాక్టు తనకే ఇవ్వాలని పట్టు బట్టినట్లు తెలిసింది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గినన మెప్మా అధికారులు సదరు కాంట్రాక్టర్‌తో నూతన సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించినట్లు సమాచారం. 30 సీనియర్ సంఘాలకు లేఖలు రాసినా స్పందిం చలేదని. ఎవరు ముందుకు రావడం లేదని ఫైల్‌ను తయారు చేసి నూతన సంఘం డైట్‌ను సరఫరా చేయడానికి ముందకువచ్చినట్లు రికార్డులు తయారు చేసి జీజీహెచ్ అధికారులకు పంపినట్లు సమాచారం. అయితే మెప్మా అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి సదరు కాంట్రాక్టర్‌కు ఎట్టి పరిస్థితు ల్లోనూ డైట్ కాంట్రాక్టును ఇప్పించాలన్న పట్టుదల తో పనిచేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే ఆ కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్న భోజనం తినలే మని అధికారులకు రోగులు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి టెండర్ పిలిచి నాణ్యమైన ఆహారాన్ని రోగులకు సరఫరాకు చేసేందుకు చర్య లు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

### డైట్ సరఫరాపై కలెక్టర్ ఆరా..

సాక్షి ఎఫెక్ట్...

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు వాసనపట్టిన, నాణ్యత లేని భోజనం అం దిస్తుండడంతో ఆ భోజనం తినలేమంటూ రోగులు జీజీహెచ్ ఆర్‌ఎంఓకు ఫిర్యాదు చేసిన వైనాన్ని 'సాక్షి'లో 'ఈ భోజనం మాకొద్దు' అనే శీర్షికన శుక్రవారం ప్రచురించిన కథనంపై కలె క్టర్ దాసరి హరిచందన ఆరా తీసినట్లు తెలిసిం ది. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న డైట్ వివ రాలను, వాసన ఉన్న భోజనాన్ని రోగులకు అందించిన తీరుపై విచారణ జరిపి సమగ్ర నివేదికను తనకు అందించాలని జీజీహెచ్ ఇన్ చార్జి సూపరింటెండెంట్‌ను ఆదేశించినట్లు సమాచారం. డైట్ కాంట్రాక్టర్ ఇచ్చిన నోటీసు తో పాటు కాంట్రాక్టర్, డైటీషియన్ వివరణల తో కూడిన సమగ్ర నివేదికను కలెక్టర్‌కు అం దించినట్లు తెలిసింది.

### నేను ఇన్‌చార్జిని మాత్రమే

డైట్ కాంట్రాక్టును సమభావన సంఘాలకు ఇవ్వాలని కలెక్టర్ సూచించినట్లు మాత్రమే తెలుసు. ఎవరిని ఎంపిక చేశారనే విషయం తెలియదు. నేను ఇన్‌చార్జి సూపరింటెండెం ట్‌ను మాత్రమే. రెగ్యులర్ సూపరింటెండెం ట్‌కు ఈ విషయం తెలుస్తుంది.

– డాక్టర్ రమణమూర్తి, జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్

### మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శుక్ర వారం శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో సుప్రభాతసేవ, ప్రాత కాలార్చన, నిత్యహోమం, మూల విరాట్ స్వామికి పంచామృతాభిషేకం జరిపారు. అనంతరం శ్రీస్వామిఅమ్మ వార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదు ర్కోలు మహోత్సవం చేపట్టారు.

## క్లుప్తంగా

### రేపు ప్రకృతి శిక్షణ శిబిరం

**నడిగూడెం:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లిలో ఆదివారం ప్రకృతి రైతు శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా రైతు సేవా కోఆర్డినేటర్ కుడుముల వెంకటరామి రెడ్డి శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన సేవ్ సంస్థ ప్రతినిధి విజయరాం, నేలకొండపల్లికి చెందిన సిద్దార్థ యోగా విద్యాలయం నిర్వాహకులు డాక్టర్ కె.వై.రామచందర్‌రావు, ఎఫ్‌పీఓ రాష్ట్ర అధ్యక్షుడు సొల్లేటి జయపాల్‌రెడ్డి రానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా రైతులు హాజరుకావాలని కోరారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**మిర్యాలగూడ టౌన్:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తగూడెం వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన జింకల సైదులు(40) మిర్యాలగూడలోని ఏరియా ఆస్పత్రిలో డెలివరీ అయిన తన కుమార్తె చెన్నబోయిన పూజిత చూసేందుకు బైక్‌పై వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కొత్తగూడెం గ్రామ సమీపంలోకి రాగానే బైక్ అదుపుతప్పి పడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య జింకల సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు..


లక్ష్మీనారాయణ (ఫైల్)

**అడవిదేవులపల్లి:** ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన అడవిదేవులపల్లి మండల కేంద్ర సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పచ్చిపాల లక్ష్మీనారాయణ(26) గ్రామానికి చెందిన తుమ్మల కొండలు వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ముదిమాణిక్యం నుంచి రాయిని ట్రాక్టర్‌లో లోడ్ చేసుకుని త్రిపురారం మండల కేంద్రానికి చెందిన ఓ ఇంటి వద్ద అన్‌లోడ్ చేసి తిరిగి ముదిమాణిక్యం బయలుదేరాడు. శుక్రవారం తెల్లవారుఝామున మార్గమధ్యంలో అడవిదేవులపల్లి గ్రామ సమీపానికి రాగానే ట్రాక్టర్ టైరు రోడ్డు వెంట ఉన్న రాయి మీదకు ఎక్కడంతో అదుపుతప్పి ట్రాక్టర్ పల్టీకొట్టింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న లక్ష్మీనారాయణ ఎగిరి రోడ్డుపై పడటంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక యువకులు పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి వెళ్లి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తల్లి సొడమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్వర్ణోత్సవ సందడి

- సిరిపురం జెడ్పీ హైస్కూల్ స్థాపించి యాభై ఏళ్లు
- రేపు పాఠశాల ఉత్సవాలకు సన్నాహాలు
- పూర్వ విద్యార్థుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**రామన్నపేట:** రామన్నపేట మండలంలోని సిరిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వర్ణోత్సవ సందడి ప్రారంభమైంది. పాఠశాలను స్థాపించి యాభై ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సంస్థ (అలుమ్నిస్) ఆధ్వర్యంలో ఈనెల 16న (ఆదివారం) స్వర్ణోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య హాజరుకానున్నారు. ఈమేరకు నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలకు ఎదురుగా గల విశాలమైన మైదానంలో షామియానాలు వేయించి, వేదిక ఏర్పాటు చేశారు. రెండు వేల మంది కూర్చునే విధంగా సభా ప్రాంగణం తీర్చిదిద్దుతున్నారు. ఉత్సవాలకు హాజరయ్యే పూర్వవిద్యార్థులు, అతిథుల కోసం భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు.

**1971లో 60 మంది విద్యార్థులతో ప్రారంభం**

సిరిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలను 1971లో 60 మంది విద్యార్థులతో ప్రారంభించారు. పాఠశాల భవన నిర్మాణానికి కట్ట భిక్షంరెడ్డి అనే రైతు 20గుంటలు (3వేల చదరపు అడుగులు) స్థలాన్ని విరాళంగా అందించారు. సర్పంచ్‌గా ఉన్న పున్న ఎల్లప్ప పాఠశాల మంజూరుకు తన వంతు కృషి చేశారు. 1973–74 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి విద్యార్థులు ప్రథమంగా ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షలకు హాజరయ్యారు. కట్ట దశరథరెడ్డి ప్రధానోపాధ్యాయులుగా ఉన్నారు. కాగా.. ఇప్పటి వరకు


స్వర్ణోత్సవాల సందర్భంగా సిరిపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించనున్న పైలాన్

సిరిపురం ఉన్నత పాఠశాలలో 3,050 మంది విద్యార్థులు విద్యనభ్యసించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 100 మంది వరకు చదువుతున్నారు. పాఠశాల ప్రారంభం నుంచి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. నాణ్యమైన విద్యా ప్రమాణాలతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. పాఠశాలలో చదివిన అనేక మంది ఉన్నత ఉద్యోగాలను సాధించారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతి యేటా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వస్తున్నారు. అంతేకాకుండా ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో రాణించడం ద్వారా అనేక మంది విద్యార్థులు కేంద్రప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు పొందుతున్నారు. పది మందికి పైగా విద్యార్థులు బాసర ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించారు.

**ఉత్సవాలను జయప్రదం చేయాలి**



పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పాఠశాలలో చదువుకున్న ప్రతి పూర్వవిద్యార్థి వేడుకల్లో పాల్గొని తమవంతు పాత్రను పోషించాలి. మన ఊరు–మన బడిగా భావించి ఉత్సవాలను జయప్రదం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి.

– సిరిగిరెడ్డి సంజీవరెడ్డి, పూర్వవిద్యార్థుల సంస్థ అధ్యక్షుడు

**పూర్వవిద్యార్థుల పాత్ర అద్వితీయం**

సిరిపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర అద్వితీయం. వివిధ బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు ప్రతి యేటా సేవలు అందిస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో అల్పాహారం, స్నాక్స్ ఏర్పాటు చేయడం, ఫర్నిచర్‌ను సమకూర్చడం, భవనాలకు రంగులు వేయించడం, కళావేదికను నిర్మించడం, సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటు, నోటు పుస్తకాల పంపిణీ, ప్రతిభా పురస్కారాల ప్రదానం వంటి సేవలు అందిస్తున్నారు

# యువత నైపుణ్యాభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ హరిచందన

- రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ:** జిల్లాలో యువత నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థినులకు సినిమాటోగ్రఫీ నైపుణ్య శిక్షణ ముగిసిన సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని ఉదయాదిత్య భవన్‌లో వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో టీసీఎస్ ద్వారా ఐటీఐ, పాలిటెక్నిక్‌లో రాష్ట్రంలో 10,000 మందికి కోచింగ్ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందుకు ప్రతి జిల్లాలో రూ.ఐదు కోట్లతో భవనాల నిర్మాణం చేస్తున్నామన్నారు. జిల్లాలో అడ్వాన్స్‌గా రూ.20 కోట్లతో నైపుణ్య అభివృద్ధి సంస్థ నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. నల్లగొండ చుట్టూ ప్రత్యేకంగా 15 కిలోమీటర్ల రింగ్ రోడ్, క్లాక్ టవర్ సర్కిల్ వద్ద రూ.90 కోట్లతో సాంస్కృతిక కేంద్రం వంటి ప్రాజెక్టులు త్వరలో రాబోతున్నాయని చెప్పారు. స్పేస్ అకాడమీ చైర్మన్ శశి ప్రీతం మాట్లాడుతూ.. శిక్షణా కాలంలో విద్యార్థినులు ఇంటర్న్‌షిప్‌లు, అడ్వాన్స్‌డ్ లెర్నింగ్, కెరీర్ కౌన్సెలింగ్‌లో సహకరించడానికి సపోర్ట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనా దీప్తి, అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, నటుడు వైభవ్ సూర్య, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ విభాగాల అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

**నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి**

జిల్లాలో అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో వీ హబ్ ద్వారా నల్లగొండ జిల్లాలో నైపుణ్యాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో చర్చించారు. వి హబ్ ప్రోగ్రామ్ మేనేజర్ ఊహ, వీ హబ్ డైరెక్టర్ నల్లగొండ జిల్లాలో స్వయం సహాయక మహిళా బృందాలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు, మధ్యలో బడి మానేసిన వారు, ఉద్యోగాలకు సిద్ధంగా ఉన్న వారికి శిక్షణను ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వివరించారు. వారం, పది రోజుల్లో ఐటీ టవర్‌లో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ దాసరి హరిచందన, అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డీఆర్డీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి

**ఫ్లైఓవర్ పనులు పూర్తిచేయాలి**

**నల్లగొండ టూటౌన్ :** ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణ సమీపంలోని మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ రహదారి వెంట భారీ వాహనాలు పోతున్నాయని, వాహనదారులకు ఇబ్బందుల కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# కుమార్తె ఫీజు కోసం డబ్బులు డ్రా..

- చోరీ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**నల్లగొండ క్రైం:** ఓ రైతు తన కుమార్తె ఫీజు కోసం బ్యాంకులో డబ్బులు డ్రా చేసి బైక్ డిక్కీలో పెట్టి బ్యాగు కొనేందుకు వెళ్లాడు. గమనించిన గుర్తుతెలియని దుండగులు రెప్పపాటులో కొట్టేశారు. ఈ సంఘటన శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజారులో చోటుచేసుకుంది. నల్లగొండ మండలంలోని పెద్దసూరారం గ్రామానికి చెందిన గుండె వెంకన్న, లక్ష్మిల కుమార్తె జ్యోతి ఇంటర్ పూర్తి చేసింది. ఆమెను నర్సింగ్ చదివించేందుకు గాను ప్రకాశం బజారులోని సెంట్రల్ బ్యాంకులో రూ.80 వేలు డ్రా చేశారు. ఈ నగదును బైక్ డిక్కీలో పెట్టి బ్యాగ్ కొనేందుకు దుకాణానికి వెళ్లారు. బ్యాంకు వద్దనే గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు వారిని అనుసరించారు. వారు షాపునకు వెళ్లింది చూసి బైక్ డిక్కీ తాళం పగులగొట్టి అందులో ఉన్న రూ.80 వేలను చోరీ చేశారు. వెంకన్న తన బైక్ వద్దకు వచ్చి చూసేసరికి డిక్కీ తెరిచి ఉండడంతో ఒక్కసారిగా నిర్ఘాంతపోయాడు. డబ్బులు చోరీకి గురి కావడంతో 100 నంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చాడు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్సై శంకర్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. దుకాణాల వద్ద సీసీ ఫుటేజీ పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


రోదిస్తున్న బాధిత కుటుంబం

### వ్యక్తి అదృశ్యం


నాగేశ్వరరావు

**హుజూర్‌నగర్ (చింతలపాలెం):** మండలంలోని దొండపాడుకు చెందిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. శుక్రవారం ఎస్‌ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. దొండపాడుకు చెందిన దొంగల నాగేశ్వరరావు ఈనెల 4న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. అతడి కోసం చుట్టుపక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతని కుమారుడు కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

**హుస్సేన్‌బాద్‌లో ఇంటర్ విద్యార్థిని..**

**మోతె:** ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన మోతె మండల పరిధిలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో చోటు చేసుకుంది. మోతె గ్రామానికి చెందిన బొల్లెద్దు స్వరూప భర్త శంకర్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె ఇంటర్ చదువుతోంది. వేసవి సెలవులకు తన అమ్మమ్మగారి ఊరైన హుస్సేన్‌బాద్‌కు వెళ్లింది. ఈనెల 11 రాత్రి సమయంలో అందరూ అన్నం తిని నిద్రపోయారు. బుధవారం తెల్లవారుజామున తన అమ్మమ్మ లేచి చూసేవరకు పెద్దమనుమరాలు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

### పిడుగుపాటుకు పాడి రైతు మృతి

**కోదాడ రూరల్:** పిడుగుపాటుకు పాడి రైతు మృతి చెందాడు. ఈ సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డులో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ..కోదాడ మండలంలోని నల్లబండగూడేనికి చెందిన పొందూరు రామారావు (52) 20 సంవత్సరాలుగా కోదాడ పట్టణంలో ఉంటూ గేదెలు పెంచుకుంటూ పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే గేదెలను గుడిబండ రోడ్డులోని వ్యవసాయ భూమిలోకి మేతకు తోలుకెళ్లగా సాయంత్రం ఉరుములతో కూడిన వర్షానికి పిడుగు పడి అతడు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

### విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**రామగిరి(నల్లగొండ):** విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం తిప్పర్తి మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన లోకాని అభివర్మ(20) తండ్రి మట్టయ్య, పెదనాన్న రామ్‌నాథంతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం వ్యవసాయ పొలానికి వెళ్లాడు. సమీపంలోని చెరువులో మోటార్ రిపేరు చేస్తుండగా రామ్‌నాథం కాలుకు వైరు తగలడంతో షాక్ కొట్టి నీటిలో ఉన్న అభివర్మపై పడ్డాడు. దీంతో వెంటనే ఒడ్డున ఉన్న మట్టయ్య మోటార్ ఫీజులు తీసి వచ్చి చూసేసరికి అప్పటికే అభివర్మ మృతి చెంది ఉన్నాడు. రామ్‌నాథం పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మట్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.రాజు తెలిపారు.

# మునుగోడు ప్రజలు త్వరలో శుభవార్త వింటారు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్:** మునుగోడు ప్రజలు ఆశిస్తున్న విధంగా త్వరలోనే శుభవార్త వింటారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని 62మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఏ బాధ్యత అప్పగించినా కష్టపడి పనిచేస్తానన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తానని తెలిపారు. ఇప్పటికే పథకాలు అమల్లో ఉన్నాయని, మరికొన్ని కూడా త్వరలోనే అమలవుతాయన్నారు. అర్హులైన పేదలందరికీ త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, ఉబ్బు వరమ్మవెంకటయ్య, బండమీది మల్లేష్, కాంసెట్టి శైలజబాస్కర్, సందగళ్ల విజయసతీష్, పోలోజు వనజ, కొరగోని లింగస్వామి, సుల్తాన్ రాజు, బొడిగె అరుణబాలకృష్ణ, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మ గౌడ్, బోయ దేవేందర్ పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# సాక్షి క్లాసిఫైడ్స్



# ప్రోత్సాహక అవార్డులు అందజేత


అవార్డు అందుకుంటున్న ఎస్ఎన్.చారి


అవార్డు అందుకుంటున్న ఉప్పలయ్య

**మోత్కూరు:** మోత్కూరు మండల శాఖలో రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ ఎస్ఎన్.చారి, స్థానిక ప్రజాభారతి విశ్రాంత ప్రధాన కార్యదర్శి టి.ఉప్పలయ్యలు శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్, మిశ్రా, రెడ్‌క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ క్రిస్టియాన్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మదన్‌మోహన్, ఏటి కోటిరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి, జిల్లా కోశాధికారి దేవనక అంజయ్య, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు బీసు మత్స్యగిరి పాల్గొన్నారు.

**అత్యధిక బ్లడ్ యూనిట్స్ సేకరించినందుకుగాను..**

**నల్లగొండ రూరల్ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ప్రోత్సాహక అవార్డులు అందుకున్నారు. అత్యధిక బ్లడ్ యూనిట్స్‌ను సేకరించినందుకు గాను శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ బాధ్యులు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం అవార్డులు అందజేశారు.


అవార్డు అందుకుంటున్న గుమ్మల మోహన్‌రెడ్డి, గోలి అమరేందర్‌రెడ్డి

### కోర్టు భవన నిర్మాణ స్థలం పరిశీలన

**తుంగతుర్తి:** మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని శుక్రవారం ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని సర్వే చేశారు. అవసరమైన భూమి కొలతలను తీసుకున్నారు. వారి వెంట తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఫర్హీన్‌కౌసర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ, న్యాయవాదులు కుమారస్వామి, చంద్రమౌళి, రాజారాం, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న జడ్జి, అధికారులు

# సెల్‌ఫోన్ దొంగల ముఠా అరెస్ట్

- 28 సెల్‌ఫోన్లు, రూ.10,500 నగదు, కారు స్వాధీనం
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు, ఒకరు పరారీ

**చౌటుప్పల్:** సెల్‌ఫోన్‌లను చోరీ చేస్తున్న ముఠాను శుక్రవారం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 28 సెల్‌ఫోన్లు, రూ.10,500 నగదు, కారు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులు పోలీసుల అదుపులో ఉండగా మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్‌కృష్ణా జిల్లా జయమ్మవలస మండలం తుర్కనాయుడువలస గ్రామానికి చెందిన గొర్ల శివ(20) జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇతడిపై 2019లో కేసు నమోదైంది. 2022లో ఆకీడు పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో కేసు సైతం నమోదైంది. ఖర్చులకు డబ్బులు సరిపోకపోవడంతో నెల్లూరు జిల్లాలోని గూడూరుకు వెళ్లి అక్కడ సెల్‌ఫోన్లు చోరీ చేయడం ప్రారంభించాడు.

**హైదరాబాద్‌కు మకాం..**

గూడూరులో దొంగతనాలు చేస్తున్న క్రమంలో అదే ప్రాంతంలో చిన్నచిన్న దొంగతనాలు చేస్తున్న హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ గాయత్రినగర్‌కు చెందిన అంబటి శ్రీను(40), ఒడిశా రాష్ట్రంలోని గంజాం జిల్లా కాయితిపల్లి గ్రామానికి చెందిన మేకల క్రాంతి(28)తో పరిచయం ఏర్పడింది. దీంతో వీరంతా ముఠాగా ఏర్పడ్డారు. ఈ ప్రాంతంలో దొంగతనాలతో గిట్టుబాటు కావడంలేదని, హైదరాబాద్‌కు మకాం మార్చారు. ఈక్రమంలో అంబటి శ్రీను బంధువైన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లోని అల్మాసిగూడ ప్రాంతానికి చెందిన అమ్మోరి గణేష్(20) వద్దకు వెళ్లారు. అందరూ కలిసి నగర శివారులోని తుర్కయంజాల్‌లో గదిని అద్దెకు తీసుకున్నారు. గణేష్‌కు చెందిన కారులో అందరూ బయలుదేరి సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతుండేవారు.

**చౌటుప్పల్‌లో చేసిన దొంగతనంతో గుట్టురట్టు**

ఈనెల 2న చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సు ఎక్కారు. ప్రయాణికుడి వద్ద సెల్‌ఫోన్ చోరీ చేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో శుక్రవారం మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు నిందితులు పోలీసులకు చిక్కారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. విచారణలో సెల్‌ఫోన్లు చోరీ చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. నిందితుల నుంచి కారు, 28 సెల్‌ఫోన్లు, రూ.10,500నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిని స్థానిక కోర్టులో హాజరుపరిచి రిమాండ్ నిమిత్తం నల్లగొండ జైలుకు తరలించారు.

### సాంకేతిక స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

**భూదాన్‌పోచంపల్లి:** భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో మేధా చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆరు నెలల కాలపరిమితి గల సాంకేతిక స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి శుక్రవారం తెలిపారు. ఎలక్ట్రీషియన్(డొమెస్టిక్), సోలార్ సిస్టమ్ ఇన్‌స్టాలేషన్ అండ్ సర్వీస్ కోర్సుకు ఐటీఐ, లేదా డిప్లొమా విద్యార్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. కంప్యూటర్ హార్డ్‌వేర్, సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేరింగ్ అండ్ సీసీ టీవీ టెక్నీషియన్ కోర్సుకు పదో తరగతి పాసైన వారు అర్హులని తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోజీ, క్విల్ట్ బ్యాగుల తయారీ కోర్సుకు 8వ తరగతి పాసై ఉండాలని, అభ్యర్థులు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ ఫొటోలతో ఈ నెల 24న సంస్థలో నిర్వహించే కౌన్సిలింగ్‌కు నేరుగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలంలో ఉచిత భోజనంతో కూడిన హాస్టల్ వసతి ఉంటుందని, శిక్షణ అనంతరం ఉద్యోగం అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 91339 08000, 91339 08111, 91339 08222 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

# దైవాన్ని తోడుగా చేసుకుని ముందుకు సాగాలి

- త్రిదండి చినజీయర్ స్వామి

**త్రిపురారం:** ప్రతి ఒక్కరూ తమ జీవితంలో దైవాన్ని తోడుగా చేసుకుని ముందుకు సాగాలని, తల్లి, తండ్రి, గురువు, దైవం ఆశీస్సులు ఉన్నప్పుడే మనిషి జీవితం సార్థకమవుతుందని త్రిదండి చినజీయర్ స్వామి తెలిపారు. త్రిపురారం మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రూ.6లక్షల వ్యయంతో మిర్యాలగూడ మండలంలోని బి.అన్నారం గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ అంబటి వెంకట్ రెడ్డి పద్మ, అంబటి సైదిరెడ్డి నాగలక్ష్మి, బుసిరెడ్డి కాంతారెడ్డి గోవిందమ్మ, అంబటి నాగిరెడ్డి వసంత దంపతుల ఆర్థిక సహకారంతో ఆలయ ప్రధాన సింహద్వారం నిర్మించారు. ఈ ఆలయ ద్వారాన్ని త్రిదండి చినజీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరై నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చినజీయర్ స్వామి ప్రవచించారు. అంతకుముందు శ్రీ త్రిదండి చినజీయర్ స్వామికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చైర్మన్ బిట్టు వసంత రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, కుందూరు సుమతి, ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, డీసీసీ కెతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, నిడమనూరు మార్కెట్ మాజీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, అలంపల్లి జానయ్య, ఆలయ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


బొర్రాయిపాలెంలోని వేంకటేశ్వరాలయంలో ప్రవచనాలు చేస్తున్న చినజీయర్ స్వామి

**గోవింద క్షేత్రంలో ఎదుర్కోలు ఉత్సవం**

**మిర్యాలగూడ టౌన్:** మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో గల గీతా మందిర్ (గోవింద క్షేత్రం)లో జరుగుతున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయ బ్రహ్మోత్సవాలకు శుక్రవారం త్రిదండి చినజీయర్‌స్వామి హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బండారు కుశలయ్య, చీదెళ్ల వెంకటేశ్వర్లు, వేణు, మట్టయ్య, వెంకటదుర్గ ప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్, కృష్ణమూర్తి, నారాయణరావు, రామారావు, శివకుమార్, సాంబమూర్తి, లక్ష్మీనారాయణ, రాము, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.